మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



# దేశభక్తిని చాటేలా.. ముగ్గులు వేయడం అభినందనీయం

▸▸నారాయణపేట జిల్లా కలెక్టర్ హరిచందన



విజేతలకు బహుమతులు అందజేస్తున్న కలెక్టర్

**నారాయణపేట,ఆగస్టు 20 ప్రభాతవార్త:** స్వతంత్ర స్ఫూర్తిని కనబరిచేలా మహిళలు తమ ముగ్గులతో అలరించారని జిల్లా కలెక్టర్ డి. హరిచందన అన్నారు. 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం బరంబావి దగ్గర మహిళా సంక్షేమ, డిఆర్‌డిఏ శాఖల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మహిళలు వేసిన ముగ్గులను తిలకించి జిల్లా కలెక్టర్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేపటితో వజ్రోత్సవాలు ముగ్గుస్తున్న సందర్భంగా వజ్రోత్సవాలలో ఎస్‌హెచ్‌జి, అంగన్‌వాడి, ఆశవర్కర్ల పాత్ర చాలా ప్రాముఖ్య ఉందన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యక్రమాలలో మహిళలు ముందుండి విజయోత్సవానికి తోడ్పడుతున్నారని ఈ ముగ్గుల పోటీలలో దేశభక్తిని చాటే అనేక రకాల ముగ్గులను వేయడం చాలా అభినందనీయమన్నారు. వజ్రోత్సవాల వేడుకల దేశభక్తి కాకుండా, మహిళా స్వశక్తి, భేటీ బచావ్, భేటీ పడావ్ వాటి చిత్రాలను, అలాగే ప్రపంచ దేశాల్లో భారత దేశఖ్యాతిని చూపిస్తూ అనేక విధాలుగా ముగ్గులు వేయడం జరిగిందన్నారు. బహుమతులు రాలేదని ఏ ఒక్కరు బాధ పడకుండా మరింత నైపుణ్యాన్ని పెంపొందించుకుని వచ్చే వేడుకల్లో ప్రథమ బహుమతి సాధించేలా తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. దివ్యాంగురాలైన సిసి మక్తల్ డి. అనురాధ తన కళను కూడా ప్రదర్శించడం చాలా అభినందనీయమన్నారు. జిల్లా కలెక్టర్ ముగ్గులను పరిశీలించి మహిళలను అభినందించారు. ముగ్గులు వేసిన వాటిని పరిశీలించి అయిదుగురితో కూడిన అదనపు కలెక్టర్ పద్మజారాణి, సిఈఓ జ్యోతి, ఎస్సీ డీఈఓ కన్యాకుమారి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్, మున్సిపల్ కమిషన్ సునితలు కలిసి పరిశీలించి అయిదుగురిని ఎంపిక చేశారు. మొదటి స్థానంలో హర్‌ఘర్ తిరంగా నిలవగా, రెండవ స్థానంలో అజాదికా అమృత్ మహోత్సవ్ నిలిచింది. అనంతరం ప్రథమ, ద్వితీయ కలుపుకుని అయిదు బహుమతులను ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, ఆర్డీఓ రామచందర్‌నాయక్, జిల్లా అధికారులు మురళి, జాన్ సుధాకర్, గోపాల్‌నాయక్, రాము నాయక్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

## మహిళలకు ముగ్గుల పోటీలు

-స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో మహిళలు పాల్గొని ముగ్గులు వేయడం సంతోషకరం

-జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



మాట్లాడుతున్న జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 20 ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవాలకు స్ఫూర్తిని కలిగించేలా మహిళలు పెద్ద ఎత్తున రంగోలి ముగ్గుల పోటీలలో పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేయడం సంతోషకరమని జిల్లా ఇంచార్జి కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా శనివారం జిల్లా పరిషత్ మైదనాంలో ఏర్పాటు చేసిన రంగోలి ముగ్గుల పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లాలో స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతున్నదని, ప్రతి రోజు నిర్వహిస్తున్న అన్ని కార్యక్రమాలను విజయవంతం చేస్తున్న జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులందరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గుల పోటీలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని చక్కని ముగ్గులను వేశారని అన్నారు. ముగ్గుల పోటీలలో పాల్గొని విజేతలకు నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. డిఆర్‌డిఓ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ శారద, డిఎస్ వనజాత, డిడబ్ల్యుఓ జరీనాబేగం, హౌసింగ్ ఈఈ వైద్యం భాస్కర్, సిడిపిఓలు, ఇతర అధికారులు ఉన్నారు.

## వజ్రోత్సవాల ముగింపు వేడుకలకు వెళ్లనున్న జిల్లా ప్రజాప్రతినిధులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 20 ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా ఈనెల 22న హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించనున్న ముగింపు వేడుకలకు జిల్లా నుండి ప్రజా ప్రతినిధులను పంపించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ ఆదేశించారు. శనివారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకలపై విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న ముగింపు వేడుకలకు అన్ని జిల్లాల నుండి జడ్పీటిసిలు,ఎంపిపిలు, జిల్లా పరిషత్ ఛైర్మన్లు, రైతుబంధు జిల్లా కమిటి సభ్యులు, పిఏసిఎస్ అధ్యక్షులు, అదేవిధంగా మున్సిపల్ ఛైర్మన్లు తదితరులను పంపించాలని ఇందుకుగాను అవసరమైన బస్సు సౌకర్యంతో పాటు ఇతర ఏర్పాట్లను కల్పించాలని ఆదేశించారు. ప్రతి బస్సుకు ఇద్దరు లైజన్ ఆఫీసర్లను ఏర్పాటు చేయడమే కాక, పోలీస్ కానిస్టేబుల్‌ను కూడా ఎస్కార్ట్‌గా పంపించాలని ఆయన ఆదేశించారు. విడియో కాన్ఫరెన్స్ అనంతరం ఇంఛార్జి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా నుండి ప్రజా ప్రతినిధులను ముగింపు వేడుకలు పంపించేందుకు 5 బస్సులు ఏర్పాటు చేయాలని, ఉదయం 8.30 గం.లకు జిల్లా పరిషత్ మైదానానికి చేరుకునేలాగా అందరికి ముందస్తు సమాచారం అందించాలని ఆదేశించారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌కు ఇంచార్జి జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, డిప్యూటి సీఈఓ మొగులప్ప, డిఆర్‌డిఓ అడిషనల్ పిడి శారద,మున్సిపల్ కమిషనర్లు ప్రదీప్‌కుమార్, నూరుల్ నజీబ్ తదితరులు హాజరయ్యారు.

## తిరుమలేషుడిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే రావుల

**వనపర్తి టౌన్,ఆగస్టు 20 ప్రభాతవార్త:** లోకం సుభిక్షంగా ఉండేందుకు ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మం మనల్నిరక్షిస్తుందని టీడీపీ పోలిటబ్యూరో సభ్యుడు మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శ్రావణ శనివారం పురస్కరించుకొని రావుల చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కేంద్రం సమీపంలోని తిరుమాలయ్య గుట్ట పైకి వెళ్లి తిరుమలేషుడిని దర్శించుకున్నారు. తిరుమలయ్య గుట్టపై సందడి చేసిన రావుల సొంతంగా స్వీట్లు కొనుగోలు చేసి చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ లోకాన్ని రక్షంచడానికి భగవంతుడు వివిధ రూపాల్లో భూమిపైకి వస్తుంటాడని రూపాలు వేరు అయిన భగవంతుడు ఒక్కడే అని అన్నారు. వనపర్తి లో ప్రతి ఒక్కరు కుల మాతాలకు అతీతంగా పండుగలు వేడుకలు నిర్వహించుకోవడం ఇక్కడి ఐక్యమత్యానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.కల్మషం లేనివాతావరణాన్ని భావి తరాలకు అందించేందుకు వనపర్తి ప్రజలుఆదర్శంగా నిలవడంసంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. తిరుమలయ్య గుట్టపై పూజలు నిర్వహించిన రావుల ను పూజారులు తీర్థప్రసాదాలు అందించి దీవించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులుఅచ్చుత రామారావు,మాజీ జడ్పీటీసీ వెంకటయ్య యాదవ్, పోతులపల్లి యాదయ్య సాగర్, ఏర్పుల రవి యాదవ్, ఆవుల శ్రీనివాసులు, ఏర్పులచిన్నయ్యయాదవ్,ఎండిగౌస్, నందిమళ్లరమేష్, ఎండి దస్తగిరి, వహీద్,ఖాదర్, బండారు గోపాల్,కొత్తకోట బాలయ్య,చందాపూర్ సత్యనారాయణ, డి.బాలరాజు పాల్గొన్నారు.



## వనపర్తికి తలమానీకం తిరుమలయ్య గుట్ట

◆అరుదైన వనమూలికలకు తిరుమలయ్య గుట్ట ప్రసిద్ధి

◆రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి





తిరుమలేషుని సందర్శించుకుంటున్న, తినుబండారుల వ్యాపారస్థులతో మాట్లాడుతున్న మంత్రి

**వనపర్తి ప్రతినిధి,ఆగస్టు 20 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అటవీ ప్రాంతం పక్కనున్న అరుదైన ప్రాంతం వనపర్తి పట్టణం అని మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం వనపర్తి పట్టణానికి ఆనుకొని ఉన్న తిరుమలాయ గుట్ట ను సందర్శించి మంత్రి తిరుమలయ గుట్ట మెట్లగుండా నడుచుకుంటూ వచ్చిపోయే భక్తులను పలుకరిస్తూ దేవుడి దర్శనానికి కాలి నడకన వెళ్తున్న మంత్రికి భక్తుల పలుకరింపు మంత్రికి ఎంతో ఆనందాన్ని ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఒకటి రెండు పట్టణాలకు మినహా రాష్ట్రంలోని మరే పట్టణానికి ఇలాంటి పర్యావరణ హితమైన వాతావరణం లేదని అరుదైన వనమూలికలకు తిరుమలయ్య గుట్ట అటవీ ప్రాంతం ప్రసిద్ధి గాంచిందని మంత్రి అన్నారు. ఈ ప్రాంతంలో మరింత పెద్ద ఎత్తున మొక్కలను పెంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని తిరుమలయ గుట్ట చుట్టు సుందరీకరణ పనులు చేపడతామని ఆయన తెలిపారు. గుట్ట పైకి వెళ్లేందుకు రహదారి వెంట మెట్లు ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యవంతంగా వాహనాలకు ఇబ్బంది లేకుండా పాదాచారులకు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గుట్ట మీదికి మంచి నీటి సౌకర్యం కల్పిస్తూ వాహనాల పార్కింగ్ కు శాశ్వత ఏర్పాట్లు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అన్ని రంగాలలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి అన్ని వర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాక్ష అని దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైన కేంద్ర ప్రభుత్వం ఎన్న అడ్డంకులు సృష్టించిన సంక్షేమ పథకాల అమలుకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తున్న ఘనత కేసీఆర్ ది అని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సాయం అందుతున్నట్లు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతు బంధు, రైతు భీమా, కేసీఆర్ కిట్, అమ్మ ఒడి ఆసరా పింఛన్లు ఒక తెలంగాణలోనే విజయవంతంగా అమలు చేస్తుండడం తెలంగాణ ప్రభుత్వ ఘనత అని తెలిపారు. అంతకు ముందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్హులైన 140 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.44.52 లక్షల విలువైన చెక్కులను అందజేసిన అనంతరం శ్రావణ శనివారం సందర్భంగా వనపర్తి తిరుమలయ్య గుట్టను సందర్శించి తిరుమలేషుని సందర్శించుకొని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద అన్నదానంలో పాల్గొని భక్తులకు స్వయంగా భోజనం వడ్డించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి. ఆయన వెంట జడ్పీ ఛైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి ఉన్నారు.



బాధితుడినికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేస్తున్న మంత్రి

# స్వాతంత్ర స్ఫూర్తిని ప్రతిబింబించేలా ముగ్గుల పోటీలు

● నాగర్‌కర్నూల్ జిల్లా ఆదనపు కలెక్టర్ మనుచౌదరి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న అదనపు కలెక్టర్

**నాగర్‌కర్నూల్,ఆగస్టు 20 ప్రభాతవార్త:** భారత స్వతంత్ర వజ్రోత్సవ వేడుకలను ప్రతిబింబించేలా మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొని ముగ్గులు వేశారని నాగర్‌కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మనుచౌదరి అన్నారు. శనివారం 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకలను పురస్కరించుకుని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ, మున్సిపల్ వివిధ శాఖల మహిళ ఉద్యోగులతో రంగోలి పోటీలు నిర్వహించారు. నాగర్‌కర్నూల్ మున్సిపల్ మహిళా ఉద్యోగులు వేసిన ముగ్గుకు మొదటి బహుమతి, మహిళా శిశు సంక్షేమశాఖ మహిళ ఉద్యోగులు వేసిన ముగ్గుకు రెండవ బహుమతి, డిఆర్‌డిఏ మహిళా సంఘాలు వేసిన ముగ్గుకు మూడవ బహుమతికి ఎంపికయ్యారు. ఎంపికైన మహిళా ఉద్యోగులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకల్లో భాగంగా నిర్వహించిన రంగోలి పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వతంత్ర స్ఫూర్తిని కలిగించేలా ముగ్గులు వేశారని వారందరికి అభినందనలు తెలిపారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు సందేశంతో కూడిన ముగ్గులు వేయడం జరిగిందని, మహిళా అధికారులు ఎంపిక చేసిన వారికి బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా అనాథ బాలికలు, వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు మెమెంటోలు అందజేశారు. ఆర్థికంగా ఎలాంటి తోడ్పాటు లేనప్పటికి సేవా భావంతో వృద్ధులకు, అనాథ పిల్లలకు అవకాశం కల్పించి తీర్చిదిద్దుతున్న జ్ఞానేశ్వర వాత్సల్య మందిరం,జ్ఞానేశ్వర్ బాల్య కళ్యాణ మందిర్ నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ విశ్వశాంతి, బిజినేపల్లి ప్రశాంతి నిలయం, అచ్చంపేట ఎస్‌ఎవి గుప్తా, ప్రజల భాగస్వామ్య సంస్థ కల్వకుర్తి బాలనందం అచ్చంపేట, స్వచ్ఛంద సేవా సంస్థల వారిని అభినందించారు. అనాథాశ్రమంలో చదువుతున్న విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేయాలని, వారే దేశ భావి భవిష్యత్ పౌరులని, వారి ఎదుగుదలే మన ఎదుగుదల అన్నారు. సేవాభావంతో పనిచేస్తున్నఅందరికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో డిఆర్‌డిఓ నర్సింగ్‌రావు, సంక్షేమ అధికారిణి వెంకటలక్ష్మి, జిల్లా మార్కెటింగ్ అధికారి బాలమణి, అదనపు డిఆర్‌డిఓ రాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ బాబురావు, వివేకానంద స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రామకృష్ణ, డిపిఎం అరుణదేవి, ఎల్‌డిఎం కౌశల్ కిశోర్‌పాండే,మెట్మా మేనేజర్ రాజేష్, వివిధశాఖలమహిళా ఉద్యోగినిలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

-ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం: ఎమ్మెల్యే అబ్రహాం



బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే

**ఉండవెల్లి,ఆగస్టు 20 ప్రభాతవార్త:** 75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా శనివారం అలంపూర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సెర్ప్, డిఆర్‌డిఎ వారి ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అబ్రహాం హాజరై పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం మహిళా సంఘాల మహిళలతో బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఆడబిడ్డ వివాహానికి ఆర్థికంగా ఆదుకుని ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. ప్రతి పేదింటి ఆడబిడ్డకు పెళ్లి కానుకగా 1,00,116 ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ సర్కార్ అని ఆయన గుర్తు చేశారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన ఇలాంటి పథకాలు గతంలో ఏ ప్రభుత్వాలు కూడా అమలు చేయలేదని కేవలం టిఆర్‌ఎస్ సర్కార్ మాత్రమే అమలు చేస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనోరమ, వైస్ ఛైర్మన్ శేఖర్‌రెడ్డి, మాజీ ఆలయ ఛైర్మన్ నారాయణరెడ్డి, మాజీ ఎంపిపి సుదర్శన్‌గౌడ్, కౌన్సిలర్లు లక్ష్మిదేవమ్మ, జయలక్ష్మి, పుష్పావతి, కో ఆప్షన్ మెంబర్లు అల్ల భాకష్, ఖలీదబేగం, దేవరాజు, మద్దిలేటి, వలి, ఉపాధ్యక్షుడు నార్సనుగౌడ్, కమిషనర్ నిత్యానందం, ఎపిఎం పారిజాతమ్మ, సిసి సునంద, విజయలక్ష్మి, ఆశ, నాగన్న, ఫయాజ్, శేఖర్,రాముడు, వెంకటస్వామి, నాయుడు, మహిళా సంఘాల నాయకులు, టిఆర్‌ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం కెసిఆర్‌తోనే సాధ్యం

● గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ● ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల,ఆగస్టు 20 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గం గట్టు మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనం ఆవరణలో స్వతంత్రభారత వజ్రోత్సవాల సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా గెలుపొందిన మహిళలకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలో సీఎం కెసిఆర్ ఆదేశానుసారం 15 రోజుల పాటు రోజుకో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వాతంత్ర పోరాటంలో ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ వారితో పోరాటం చేసి మన భారతదేశానికి స్వాతంత్రం సాధించడం జరిగిందని వారిని స్మరించుకుంటూ 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలో ప్రతిష్టాత్మకంగా ప్రతిరోజు ఒక కార్యక్రమం నిర్వహించి అధికారులందరు భాగస్వాములను చేస్తూ ప్రతి ఒక్కరికి దేశం పట్ల బాధ్యత, భక్తి కలిగే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్‌తోనే సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో సీఎం కెసిఆర్ నాయకత్వంలో మహిళలకు పెద్దపీట వేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, కెసిఆర్ కిట్టు, గురుకుల పాఠశాలలు, కస్తూర్బా గాంధి బాలికల విద్యాలయం, పాఠశాలలు, అదేవిధంగా బతుకమ్మ సంబరాలు సందర్భంగా ఆడపడుచులకు పండగకు ఉచితంగా చీరల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వాలలో మహిళలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారని నేడు తెలంగాణ రాష్ట్రంలో మహిళలు కూడా ఆత్మగౌరవంతో బతకాలని, మహిళల కోసం ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి, బాత్రూం ఇలా అనేకమైన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యేతో కలిసి విద్యార్థులు, మహిళలు ఫొటోలు దిగారు. కార్యక్రమంలో ఎంపిపి విజయ్, జడ్పీటిసి బాసు శ్యామల, వైస్ ఎంపిపి సుమతి, మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ ధనలక్ష్మి, గట్టు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సింగిల్ విండో డైరెక్టర్లు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సభ్యులు, తెరాస పార్టీ నాయకులు జంబు రామన్‌గౌడ్, రామాంజనేయులు, గద్వాల తిమ్మప్ప, అంగడి బస్వరాజ్, బజారి, రాము, రామకృష్ణనాయుడు, తిమ్మప్ప,ఎంపిడిఓ, అధికారులు, తెరాస పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన ఎన్‌పి వెంకటేష్



మాట్లాడుతున్న ఎన్‌పి వెంకటేష్

**మహబూబ్‌నగర్, అగస్టు20,ప్రభాతవార్త:** కాంగ్రెసన పార్టీలో టీపిసిసి కార్యదర్శిగా కొనసాగుతున్న ప్రముఖ నాయవాది ఎన్‌పి వెంకటేష్ శుక్రవారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈమేరకు అయన మహబూబ్‌నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమాశేశంలో అయన రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రాజకీయంగా కొనసాగుతూ ప్రజలకు తన వంతుగా సేవలందిం చేందుకు భారతీయ జనతా పార్టీలో చేరనున్నట్లు తెలిపారు.గత కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక సమస్యలపై స్పందించక పోవడం, చేసేవారికి సమకరించకపోవడం తనను అసంతృప్తికి లోనే చేశాయని చెప్పారు.రాష్ట్రంలో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకునిపోతుందని,దీంతో ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని రాష్ట్రంలోని అందరికి తెలిసేలా చేసే పార్టీ కార్యక్రమాలు అకర్షించాయని అందుకే బిజెపిలో చేరేందుకు నిచ్చయించుకున్నట్లు వివరించారు.త్వరలో మునుగోడులో పార్టీ భారీ బహిరంగ సభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సమక్షంలో చేరనున్నట్లు తెలిపారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత



అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్న దృశ్యం

**గద్వాల క్రైమ్,ఆగస్టు 20 ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ పట్టణానికి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్న ఘనత శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై పవన్‌కుమార్ కథనం ప్రకారం కెటిదొడ్డి గ్రామానికి చెందిన శ్రీకాంత్, ఉరుకుంద అయిజ మండలంలో రేషన్ బియ్యం తక్కువ ధరలకు సేకరించి కర్ణాటకకు అక్రమంగా తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు, బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రేమ్‌కుమార్, దివాకర్‌లు శుక్రవారం మిట్టదొడ్డి శివారులో బొలెరో వాహనంలో తరలిస్తున్న 50 బస్తాలు (25 క్వింటాళ్ల) బియ్యంను పట్టుకున్నారు. వాహనాన్ని సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవర్‌కుమార్ తెలిపారు.

## గిరిజన హక్కుల సాధనకై ఉద్యమిద్దాం!

తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్యానాయక్

**పాన్‌గల్,ఆగస్టు 20 ప్రభాతవార్త:** గిరిజన హక్కులను సాధించుకునేందుకు ఉద్యమిద్దామని తెలంగాణ గిరిజన సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు బాల్యా నాయక్ పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని తెల్లరాళ్లపల్లి తాండాలో సెప్టెంబర్ 2 నుంచి 5వరకు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో జరిగే ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ(ఆర్మీ)జాతీయ సమావేశాలకు సంబందించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాల్యా నాయక్ మాట్లాడుతూ రేయ్ కొన్ని సంవత్సరాలుగా గిరిజనులు అడవిని నమ్ముకొని ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అడవిని కాపాడుతూ వస్తున్న గిరిజనులే దేశానికి నిజమైన వారసులని అన్నారు. అడవి పై సృఊర్ణ హక్కు గిరిజన జాతికి ఉంటుందని గిరిజన హక్కులకై గిరిజన తెగలు ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు అడవిలో ఉన్న విలువైన ఖనిజ సంపదను బడా కార్పోరేట్ సంస్థల పాలకులు అప్పగించారని ఆరోపించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన గిరిజన హక్కులనుకాపాడానికి హైదరాబాద్ లో జరుగుతున్న ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ సమావేశాల్లో పాల్గొనేందుకు గిరిజనులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకురాలు తెల్లపాళ్లపల్లి తాండా సర్పంచ్ శాంతమ్మ, గిరిజన సంఘం నాయకులు సోమ్లానాయక్, చిట్టెమ్మ, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సంఘాల సభ్యుల ముగ్గుల పోటీలలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి,సర్పంచ్ బండ్ల జ్యోతి

**ధరూర్,ఆగస్టు 20 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా సెర్ప్-డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సతీమణి బూరెడిపల్లి సర్పంచ్ బండ్ల జ్యోతి ప్రారంభించి ముగ్గులు వేసిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా బండ్లజ్యోతి మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమంలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని వారి సేవలను మనం గుర్తు చేసుకోవాలని ఎంతోమంది మహిళలు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యమాన్ని నడిపించారని మనం కూడా వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని, ప్రతి రంగంలో మహిళలకు సంపూర్ణ మద్దతు లభిస్తుందని దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల పట్ల పూర్తి బాధ్యత వహిస్తుందని దేశంలోనే మహిళా రక్షణలో మొదటి స్థానంలో ఉందని, దేశంలో ఎవరు ఇవ్వనటువంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. తెలంగాణ ఆడపడుచులకు ఉచిత బతుకమ్మ చీరల పంపిణీ, షీటీం, కెసిఆర్ కిట్,అమ్మఒడి, అంగన్‌వాడిలలో ఆరోగ్యలక్ష్మి పథకంలో నాణ్యమైన ఆహారం, కళ్యాణలక్ష్మి,షాదీముబారక్, మహిళా స్వయం ప్రతిపత్తి కోసం అనేక పథకాలను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి నజీమున్నిసాబేగం, ఎంపిటిసిలు శివలీల, దౌలన్న, సర్పంచ్ పద్మమ్మ, తెరాస పార్టీ మండల అధ్యక్షుడు డా. విజయకుమార్, మహిళా మండల అధ్యక్షురాలు సుజాత విక్రమసింహారెడ్డి, మహిళా నాయకురాలు మధుమతి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జాకీర్, రాజారెడ్డి, జాంపల్లి భరత్‌సింహారెడ్డి, కుర్వ శ్రీనివాసులు, సంజీవ్ స్మార్ట్, జగన్, రాముడు, ప్రభుత్వ అధికారులు, తెరాస పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మహిళలు వేసిన ముగ్గులను పరిశీలిస్తున్న దృశ్యం



మహిళలు వేసిన ముగ్గులను పరిశీలిస్తున్న దృశ్యం





# స్వతంత్ర వజ్రోత్సవాలలో భాగంగా ముగ్గుల పోటీలు

### ఐకెపి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు

**కెటిదొడ్డి,ఆగస్టు 20 ప్రభాతవార్త:** కెటిదొడ్డి మండల కేంద్రంలోని శనివారం డా.బిఆర్ అంబేద్కర్ ప్రజా వైద్యశాల దగ్గర 75వ స్వతంత్ర వజ్రోత్సవాలలో భాగంగా శనివారం ఐకెపి ఆధ్వర్యంలో మహిళలకు, కిశోర బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఎంపిపి మనోహరమ్మ ముఖ్యఅతిథులుగా పాల్గొని ముగ్గుల పోటీలలో విజేతలను ఎంపిక చేశారు. ఎంపిపి చేతుల మీదుగా మొదటి బహుమతిగా వినిత, ద్వితీయ బహుమతి వైస్ ఎంపిపి రామకృష్ణనాయుడు చేతుల మీదుగా,వినోద తృతీయ బహుమతి ఎస్సై సి.కురుమయ్య చేతుల మీదుగా,కృష్ణవేణి, రాజేశ్వరి,విజేతలకుబహుమతులుఅందజేశారు.కార్య క్రమంలో ఐకెపి ఎపిఎం అన్నపూర్ణ, గ్రామసర్పంచ్ పావని, వీరేష్, సిసిలు, విఓఎలు, అంగన్‌వాడిటీచర్స్,వివిధ గ్రామాల మహిళా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

### పొదుపు సంఘాల మహిళలకు ముగ్గుల పోటీలు

**లింగాల,ఆగస్టు 20 ప్రభాతవార్త:** స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో లింగాల మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో శనివారం నిర్వహించిన ముగ్గుల పోటీలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పొదుపు సంఘాల మహిళలు వివిధ రంగులను ఉపయోగించి జాతీయ సమైక్యత, జాతీయ పతాకం, భిన్నత్వంలో ఏకత్వం, జై జవాన్ జై కిసాన్, స్వాతంత్ర సమరయోధుల బొమ్మలు, దేశభక్తిని ప్రేరేపించే సూక్తులను జోడిస్తూ భారతీయ సంస్కృతి, సంప్రదాయలు ఉట్టిపడే విధంగా ఆకర్షణీయంగా వేసిన రంగవల్లికలు ఆదర్శంగా నిలిచాయి. ఈ సందర్భంగా ఎంపిడిఓ గీతాంజలి మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగ ఫలితంగానే ఇప్పుడు మనం స్వేచ్ఛగా జీవితాన్ని గడుపుతున్నామని అన్నారు. బిడ్డకు తొలిగురువు అమ్మ అని పసిప్రాయంలో ఉన్నప్పటి నుంచే దేశభక్తి, దైవభక్తి గూర్చి అవగాహన కల్పిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మహిళలపై ఉందన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే కుటుంబం తద్వారా సమాజ పురోభివృద్ధి చెందుతుందని అన్నారు. పొదుపు చేసుకుని తమ జీవితాన్నిసుఖమయంచేసుకోవాలని కోరారు. పొదుపు సంఘాల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబర్చిన విజేతలకునగదు బహుమతులు అందజేశారు. కార్య క్రమంలో ఎపిఎం బాలస్వామి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వనజ,సిసిలు శంకర్‌లాల్, చందులాల్, యాదగిరి, దేవన్న, వంశి, రాము పాల్గొన్నారు.

### రంగోలి పోటీల్లో విజేతలకు బహుమతుల బహుకరణ

**ఖిల్లాగనపురం,ఆగస్టు 20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో రంగోలి కార్యక్రమంల భాగంగా మండల స్థాయి ముగ్గుల పోటీలను ఐకెపి సంస్థ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ కృష్ణానాయక్ మాట్లాడుతూ 8వ తేదీ నుండి వజ్రోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని వివిధ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామని అన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో వజ్రోత్సవ కార్యక్రమాలు కన్నుల పండుగగా నిర్వహించమని అన్నారు.స్వాతంత్ర్యోత్సవ ఔన్నత్యాన్ని వివరిస్తూ నాటి బ్రిటీష్ ప్రభుత్వ అరాచకాలను మహిళలకు అర్థమయ్యేలా వివరించారు. జాతీయ జెండా ఆవశ్యకతను త్రివర్ణ పతాకంలోని రంగులకు గల చరిత్రను తెలిపారు. మహిళలు స్వాతంత్ర్య ఉద్యమం నాటి నుండే ఝాన్సీ లక్ష్మీబాయి లాంటి మహా వీరవనితలను ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా ఎదగాతున్నారని అన్నారు. ముగ్గులపోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. రంగోలి పోటీల్లో మొదటి బహుమతి మండల కేంద్రానికి చెందిన మహిళలకు రూ.2,500లను ప్రశంసా పత్రం,రెండో బహుమతి సోలీపూర్ గ్రామానికి చెందిన మహిళలకు రూ.2వేలు ప్రశంసా పత్రం, మూడో బహుమతి రూ.1,500 ప్రశంసాపత్రం ఘనపురానికి చెందిన మహిళలకు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి జట్టుకు రూ.500 లను ప్రోత్సాహకంగా అందజేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మండల కేంద్రానికి చెందిన మహిళలకు సర్పంచ్ వెంకట్ రమణ చీరలు పంపిణీ చేశారు. హాట్ ఫుల్ నెస్ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు పర్సులను అందజేశారు. ఐకెపి సంస్థ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలను అందించారు. రంగురంగుల ముగ్గులను పలువురని అలరించాయి.మహిళలుముగ్గులలో నిలబడి ఫోటీలు దిగడానికి ఆసక్తి చూపారు. ఎంపీడీఓ విజయ్ కుమార్, ఎస్ఐ వెంకటేష్ గౌడ్, సర్పంచ్ వెంకటరమణ,ఐకెపి సంస్థ అధికారి ప్రభాకర్, ఎంపీఓ రాజు, ఉపసర్పంచ్ యాదగిరి, ఏపీఎం నాగమణి, పంచాయితీ కార్యదర్శులు రవితేజ, కవిత, ఐకెపీసీసీ లు కురుమూర్తి, శోభ, ఖాదర్, మహిళా సమైక్య చాంది, అరుణ, సామాజిక కార్యకర్త గోపి దీర్ఘాయువు తదితరులు పాల్గొన్నారు.

### కనిమెట్ట అంగన్వాడీలో చిన్నారులకు ముగ్గుల పోటీలు

**కొత్తకోట,ఆగస్టు20 ప్రభాతవార్త:** కొత్తకోట మండల పరిధిలోని కనిమెట్ట గ్రామంలో గల రెండు మూడు అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. 75వ స్వతంత్ర్య దినోత్సవం సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమం సందర్భంగా చిన్నారులకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, పెద్దలు, అంగన్వాడీ టీచర్లు సువర్ణ, దీపిక లను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల నాయకులు గ్రామ సర్పంచ్ భర్త పరమేష్,వార్డు మెంబర్‌పరుశురామ్,మహిళా సమైక్యవీఓలు మంజుల శ్రీనివాసులు,అంగన్వాడీ కేంద్రాలఆయాలు శారద, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### మహిళలకు ముగ్గుల పోటీలు

**ఇటిక్యాల,ఆగస్టు 20 ప్రభాతవార్త:** భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని వజ్రోత్సవాలలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయ ఆవరణలో డిఆర్‌డిఎ, ఇందిరాక్రాంతి అధికారుల ఆదేశాల మేరకు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇందులో 10 మంది మహిళలు పాల్గొని ముగ్గులు వేయగా ఎంపిపి స్నేహశ్రీధర్‌రెడ్డి, ఎంపిటిసి వెంకటేశ్వరమ్మ మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి బాగా ముగ్గులు వేసిన వారిని విజేతలుగా ఎంపిక చేశారు. మొదటి విజేత ఎర్రవల్లి చౌరాస్తా గ్రామానికి చెందిన లక్ష్మి, రెండవ బహుమతి బీచ్‌పల్లి గ్రామానికి చెందిన సరస్వతి, మూడో బహుమతి శివనంపల్లి గ్రామానికి చెందిన సుజాతలను విజేతలుగా ఎంపిక చేసి వారికి ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి, ఎంపిటిసి వెంకటేశ్వరమ్మ, జూనియర్ అసిస్టెంట్ శోభారాణి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎపిఎం శోభారాణి, డీలర్ యుగందర్‌రెడ్డి, సిసి ఈదన్న, మహిళా సమాఖ్య సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.









ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**గట్టు,ఆగస్టు 20 ప్రభాతవార్త:** గట్టు మండలం చాగదోన గ్రామానికి చెందిన బాధితురాలు బోయ ఆంజనేయులు భార్యకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గట్టు మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు బాసు హనుమంతు నాయుడు అందజేశారు. ఆగస్టు 15వ తేదీన ద్విచక్రవాహనం ప్రమాదంలో బోయ ఆంజనేయులు మృతి చెందాడు. మృతుని భార్యకు గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందజేసి ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజీ సర్పంచ్‌లు శంకరన్న, సామేలు, జగదీష్, నూర్‌పాషా, గురన్న, శివప్ప,రంగన్న, ఈరన్న, వీరేష్, తిమ్మప్ప, బుడ్డన్న, నాగరాజు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు

**గద్వాల క్రైమ్,ఆగస్టు 20 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా ఎస్పీ రంజన్ రతన్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలో శనివారం గాంధీచౌక్ పరిధిలో గద్వాల ట్రాఫిక్ ఎస్సై విజయ్‌భాస్కర్, తన సిబ్బందితో విస్తృతంగా వాహన తనిఖీలతో పాటు విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు, ప్రజల భద్రత, భరోసా కల్పిస్తూ నేరపూరిత కార్యక్రమాలు జరగకుండా కట్టడి చేస్తూ ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపే వారికి జరిమానా విధించి, వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. సరైన ధృవపత్రాలు లేని వాహనాలు 12 ద్విచక్ర వాహనాలు, మైనర్ బాలురు నడిపిన 4 ద్విచక్ర వాహనాలు పట్టుకుని స్థానిక ట్రాఫిక్ కార్యాలయానికి తరలించారు. గద్వాల ట్రాఫిక్ ఎస్సై విజయ్‌భాస్కర్ మాట్లాడుతూ పట్టుబడిన వాహనాలను వాహనదారులు వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చిన తరువాత సరైన ధృవపత్రాలు చూపించిన వారికి వాహనాలు అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది శివకుమార్, రామకృష్ణ, మోహన్, రమేష్ పాల్గొన్నారు.



## ఘనంగా కృష్ణుడి విగ్రహం ఊరేగింపు

**కెటిదొడ్డి,ఆగస్టు 20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి పండగ సందర్భంగా శ్రీకృష్ణ పూజ ఆధ్యాత్మిక ప్రవచనాలు, జ్ఞానం పాటలు ప్రదర్శనలు ఘనంగా నిర్వహించారు. సామాన్య మనిషి కాదని కొందరు జ్ఞానులు గ్రహించగలిగారు. అప్పటినుండి శ్రీ కృష్ణ జయంతి చేయుటకు పూనుకున్నారని అలా ఏర్పడినదే శ్రీ కృష్ణ జన్మాష్టమి అని అన్నారు. శ్రీకృష్ణ చనిపోయిన రెండు సంవత్సరాలకే కలియుగం ప్రారంభమైందని కలియుగం ప్రారంభంతో దేశ మంతా శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా శనివారం శ్రీకృష్ణుడి విగ్రహ ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో కెటిదొడ్డి మండల ప్రెసిడెంట్ తాన్యానాయక్, కృష్ణమూర్తి, రాములు, ప్రసాద్, వీరేష్, శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ ప్రజలు హరికృష్ణ, రైతు సమన్వయ సమితి అధ్య క్షుడు హనుమంతు, సిద్దనగౌడ్, పెద్దరాములుగౌడ్, శివుడు పాల్గొన్నారు.



## విజేతలకు బహుమతుల ప్రదానం

**గద్వాల క్రైమ్,ఆగస్టు 20 ప్రభాతవార్త:** స్వాత ంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ముగ్గుల పోటీలలో పాల్గొని ముగ్గులు వేసి గెలుపొందిన వారికి జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జడ్పీ సీఈఓ విజయనాయక్, డిప్యూటి సీఈఓ ముసాయిదాబేగం, డిపిఆర్ఓ చెన్నమ్మ, మున్సిపల్ కమిషనర్ గద్వాల జానకిరాం పాల్గొన్నారు.



# దోచుకుంటున్న ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లు

- తుమ్మినా, దగ్గినా, సాధారణ కడుపు నొప్పి వచ్చినా స్కానింగ్‌కు రెఫర్
- ప్రైవేట్ స్కానింగ్ సెంటర్‌ల దోపిడీని పట్టించుకునే వారు ఎవరు?
- కమీషన్లకు ఆశపడి చోద్యం చూస్తున్న జిల్లా వైద్యశాఖ అధికారులు
- జిల్లా కన్వీనర్ రాజనగరం రాజేష్ మాదిగ

**వనపర్తి టౌన్,ఆగస్టు 20 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో శనివారం ఎమ్మార్పీఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కన్వీనర్ రాజనగరం రాజేష్ మాదిగ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి 14 మండల కేంద్రాలలో ఉన్న పీహెచ్‌సీ సెంటర్లతో పాటు జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఉన్న డాక్టర్ కేవలం ఒకే స్కానింగ్ సెంటర్ కు స్కానింగ్ కోసం రెఫర్ చేస్తున్నారు. తమకు ఠంచన్ గా స్కానింగ్ సెంటర్ల నుంచి కమీషన్లు వస్తుండడంతో ప్రత్యేకంగా ఆసుపత్రి ఔట్ పేషెంట్ చిటీలో కాకుండా స్కానింగ్ సెంటర్ కు సంబందించిన రిసీప్ట్ లో టెస్ట్‌లను మార్క్ చేసి ఇస్తున్నారని అన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో జిల్లా నలుమూలల నుండి వచ్చే ప్రజలతో పాటు పక్క జిల్లాల నుండి కూడా స్కానింగ్ కోసం వనపర్తి కి రావడం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క స్కానింగ్ సెంటర్ లో పెట్టిన నియమ నిబంధనల ద్వారా రాత్రి 10 గంటల సమయంలో వచ్చి ఇక్కడే సేదతీరుతూ పడిగాపులు కాస్తూ టోకెన్ పొందిన సంఖ్యలో ఎక్కువగా ఉంటే మరుసటి రోజు సైతం వేచి చూడక తప్పడం లేదని వాపోయారు. పైగా స్కానింగ్ కోసం తప్పని పరిస్థితుల్లో గర్భిణీ స్త్రీలు నరకం చూస్తున్నారని వారి బాధ వర్ణనాతీతం అని అన్నారు. టోకెన్ సిస్టమ్‌లో పురుష, స్త్రీలుఅనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు నిరీక్షించిల్సిందే వాస్తవానికి అసలు విషయం ఏంటంటే గర్భిణీలు ప్రమాదాలు జరిగినపుడు, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే స్కానింగ్ అవసంగా ఉండగా వనపర్తి జిల్లా స్కానింగ్ సెంటర్ల మాఫియా మాత్రం తుమ్మినా, దగ్గినా, కడుపునొప్పి వచ్చినా స్కానింగ్ చేయాలంటూ నిలువు దోపిడీ చేస్తున్నారు. దీంతో అసలైన అవసరమున్న రోగులు స్కానింగ్ కోసం ముప్పతిప్పలు పడాల్సి వస్తోందని అన్నారు. ప్రైవేట్ వైద్యం కంటే కూడా స్కానింగ్ సెంటర్ లదే లాభదాయకంగా ప్రతి రోజు వేల రూపాయలు ప్రజల నుండి దోచుకుంటున్నారని ఆయన విమర్శించారు. స్కానింగ్ సెంటర్‌ల మీద ఫిర్యాదులు చేసినా జిల్లా వైద్యా, ఆరోగ్యశాఖ అధికారులు తమ వంతు కమీషన్లు తీసుకుంటూ రూల్స్ పాటించకున్నా పట్టించుకోకుండా వదిలేస్తున్నారని ఆయన మండిపడ్డారు. దీంతో అధికారులే మాచెప్పుచేతల్లో ఉన్నారని ప్రైవేట్ స్కానింగ్ సెంటర్‌లు, ఆసుపత్రుల యాజమాన్యాలు ఇష్టా రీతిగా రెచ్చిపోతున్నారని తెలిపారు. మన ప్రభుత్వం మాత్రం ప్రజ ల వైద్యం కోట్లు ఖర్చు చేస్తున్నామంటూచెప్పుకోవడం తప్పా ప్రభుత్వ ఆసుపత్రులలో కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేని ఆయన విమర్శించారు. పైగా ప్రభుత్వ ఆసుపత్రులలో వేలకు వేలు జీతాలు తీసుకుంటున్న డాక్టర్లే ప్రతి ఒక్కనే తమ వంతు ప్రైవేట్ ఆసుపత్రులను పెట్టుకోవడంతో గవర్నమెంట్ ఆసుపత్రులలో వైద్యం మొక్కుబడిగా మారిపోయిందని ఆయన పేర్కొన్నారు.జిల్లాలో అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు,జిల్లా ఉన్నతాధికారులు సైతం ప్రజల వైద్యం గురించి పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కొంచెం నిరుపేదల వైద్యం వైపు కన్నెత్తి చూడండి అని, ప్రజాప్రతినిధులు మీ ఓట్లు రాజకీయం కోసం ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్‌లు, ల్యాబ్‌ల దోపిడీలను చూసి చూడనట్లు వదిలేకండి అని ఆయన అన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న రాజనగరం రాజేష్ మాదిగ

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**పెంట్లవెల్లి,ఆగస్టు 20 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మంచాలకట్ట గ్రామంలో జిల్లా వైద్యాధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా మంచాలకట్ట గ్రామంలో డా. చంద్రశేఖర్ వైద్యాధికారి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. చిరు వ్యాధులకు చికిత్స అందజేశారు. అదేవిధంగా వర్షాకాలంలో సంభవించే డెంగ్యూ, చికెన్‌గున్యా, మలేరియా, బోధకాలు, మెదడు వాపు వ్యాధినుంచి రక్షణ కోసం పాటించాల్సిన జాగ్రత్తలు, ఇంటింటికి ఆరోగ్య కార్యకర్తల ద్వారా నీటి నిల్వలను తొలగించి ఎక్కువగా ఉన్న నీటి నిల్వల దగ్గర ఆయిల్ బాల్స్ తయారు చేసి వాటిలో వదలడం జరిగింది. ఉదయం, సాయంకాలం వేళ ఇంటి తలుపులు, కిటికీలు మూసి ఉంచాలని విద్యార్థులు స్కూల్‌కు వెళ్లే వారు నిండు దుస్తులు ధరించాలని సూచించారు. దాదాపు 68 మందికి పైగా జనరల్ చెకప్ చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ రామ్మోహన్, హెల్త్ అసిస్టెంట్ దివాకర్, ఎఎన్ఎం మంజుల, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



క్యాంపులో చెకప్ చేస్తున్న వైద్యులు

# యువశక్తి ఫౌండేషన్ లోగోను ఆవిష్కరించిన మంత్రి

**ఖిల్లాఘనపురం,ఆగస్టు 20 ప్రభాతవార్త:** ప్రజాసేవ చేసేందుకు యువత ముందుకు వచ్చి చేయూతనందించాలని రాష్ట్ర వ్యవ సాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆకాక్షించారు. వనపర్తి జిల్లా మంత్రి నిరంజన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో యువశక్తి ఫౌండేషన్ లోగోలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తులకు రక్తదానం చేయ దానికి, అలాగే నిరుపేద విద్యార్థుల చదువుల విషయంలో సాహా యం అందించడానికి యువశక్తి ఫౌండేషన్ సభ్యులు కృషి చేయడం హర్షనీయమని అన్నారు. జల్లాఘనపురం మండలానికి చెందిన కాగితాల మధు యువత ఆధ్వర్యంలో యువశక్తి ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలకు చేయూతనందించడం శుభ సూచకం అని గుర్తు చేశారు. ఫౌండేషన్ చేసినటువంటి సేవలను చూసి ఫౌండేషన్ సభ్యులను మంత్రి నిరంజన్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ గట్టు యాదవ్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ వాకిటి శ్రీధర్, ఫౌండేషన్ సభ్యులు నరేష్ యాదవ్, మోహన్, హరికృష్ణ, హేమంత్,మణికంఠ, గణేష్, శివ, శివకుమార్ పాల్గొన్నారు.



## రంగవల్లి పోటీలు

**పాన్‌గల్,ఆగస్టు 20 ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురస్కరించకొని శనివారం మహిళలు, యువతులకు రంగవల్లి పోటీలు నిర్వహించారు. మండల కేంద్రంలతో పాటు మండలంలోని గ్రామాలలో జరిగిన రంగవల్లి పోటీలను ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి, మండల పంచాయితీ అధికారి రఘురాం, ఏపీఓ కురుమయ్య లు పర్యవేక్షించారు. మండల కేంద్రంలో జరిగిన రంగవల్లి కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు మామిళ్లపల్లి శ్రీధర్ రెడ్డి, సింగిల్విండో ఛైర్మెన్ విష్ణువర్ధన్ రెడ్డి, తెరాస ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయక్, సర్పంచ్ సింగిరెడ్డి గోపాల్‌రెడ్డిలు పాల్గొని మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించారు. అన్నారం గ్రామంలో రంగవల్లి విజేతలకు సర్పంచ్ మేస్త్రీ రాములు, ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి, తెరాస ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయకులు బహుమతులు అందజేశారు. మండల కేంద్రంలో మొదటి నలుగురు విజేతలకు కొత్త బాలవర్ధన్ రెడ్డి ఈనెల 22న ముగింపు సమావేశం సందర్భంగా బహుమతులు ప్రధానోత్సవం చేయనున్నారు. మండల కేంద్రంలో జరిగే రంగవల్లి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని ఆదేశాలు ఉన్నప్పటికి రెవెన్యూ శాఖకు సంబందించిన ఏ ఎక్కరు కూడా హాజరు కాకపోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ కార్యక్రమంలో ఏపీఎం సక్రు నాయక్, పంచాయితీ కార్యదర్శి రఘు, ఐకెపీ సీసీలు పాల్గొన్నారు.

## పాప ప్రాణాలు కాపాడిన శక్తి ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు

**మూసాపేట,ఆగస్టు20ప్రభాతవార్త:** మండలంలోని అచ్చంపల్లి గ్రామానికి చెందిన బోడి లక్ష్మినారాయణ శ్యామలమ్మకు ఇద్దరు సంతానం. మీనాక్షి (9) మేఘరాజు (5) మీనాక్షికి గతవారం రోజుల కిందట జ్వరం వచ్చిందని ఆసుపత్రికి చూపించారు.అయినాతగ్గకపోవడంతో మహబూబనగర్‌లోని శ్రీవెంకటసాయి ఆసుపత్రిలో రక్తపరీక్షలు చేయగా డెంగ్యూ వ్యాధి సోకిందని నిర్ధారించారు తెల్ల రక్తకణాలుతక్కువ కావడంతో డాక్టర్లు అమ్మాయిని హైద్రాబాద్‌కు వెళ్లాలని లేదంటే అమ్మాయి ప్రాణాలకు ప్రమాదమని తెలిపారు. అదే సమయంలో శక్తి ఫౌండేషన్ రక్తదాన శిబిర కేంద్రాన్ని ఆశ్రయించగాతక్షణమేశక్తి ఫౌండేషన్‌వ్యవస్థాపకులు అనిల్‌కుమార్‌రెడ్డి రక్తదానం చేసి దాత వెంటసాయిని పిలి పించి రక్తం ఇచ్చారు. దాత రక్తదానం చేయకపోతే తమ పాప ప్రాణాలతో ఉండేది కాదని పాప తల్లిదండ్రులుఎప్పటికి రుణపడి ఉంటామని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## పాన్‌గల్ పిహెచ్‌సీలో రెండు సాధారణ కాన్పులు

**పాన్‌గల్,ఆగస్టు 20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం మండల వైద్యాధికారి డా.రాజశేఖర్ ఆధ్వర్యంలో రెండు సాధారణ కాన్పుటు చేపట్టారు. మండల పరిధిలోని గోప్లాపూర్ గ్రామానికి చెందిన జ్యోతి, పెద్దకొత్తపల్లి మండలంలోని దేవుని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన మాధవి అనే ఇద్దరు నిండు గర్భిణీలు బసపురం నొప్పులతో ఆశ కార్యకర్తల సహాయంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాగా వారికి డా.రాజశేఖర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది సాధారణ కాన్పుచేశారు.సాధారణ కాన్పులో జ్యోతి, మాధవి లు ఆడ బిడ్డలకు జన్మనిచ్చారు. తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారని డా.రాజశేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమంలోవైద్యసిబ్బంది ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**ఉట్కూర్,ఆగస్టు 20 ప్రభాతవార్త:** ఉట్కూర్ మండల కేంద్రంలో శనివారం మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు.సాంబయ్య పులిమామిడి 22 వేలు, రాజు ఉట్కూర్ 40 వేలు ఆంజనేయులు మల్లేపల్లి 20 వేలు, అంజప్ప నాగిరెడ్డిపల్లి 60 వేలు, శంకరప్ప నాగిరెడ్డిపల్లి 20 వేలు, రామాజనేయులు ఎడవెల్లి 13 వేలు, బిజ్వార్ 30 వేలు మొత్తం 2,05,000 రెండు లక్షల 5 వేలు,ఉట్కూర్ మండలానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మక్తల్ ఎమ్మెల్యే చిట్టెంరామ్మోహన్‌రెడ్డిపంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో ఉట్కూర్ జడ్పీటిసి అశోక్‌గౌడ్, ఓబులాపురం లక్ష్మారెడ్డి, ఉట్కూర్ సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, మల్లేపల్లి సర్పంచ్ కథలప్ప, వివిధ గ్రామాకు చెందిన టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# పోటీలలో గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

▸▸ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

▸▸ మహిళా క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే



**మక్తల్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని నారాయణపేట జిల్లా స్టేడియం గ్రౌండ్‌లో ఈనెల 18న యువతీ, యువకులకు నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డి, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ జిల్లాస్థాయి పోటీలలో మక్తల్ మండలం నుండి యువతీ, యువకులు పాల్గొని మహిళా విభాగంలో ఖోఖో ప్రథమస్థానం, కబడ్డి ద్వితీయ స్థానం, వాలీబాల్ ద్వితీయ స్థానం పొందినట్లు తెలిపారు. అలాగే మహిళా లాంగ్ జంప్‌లో ప్రథమస్థానం హిందూ, 100 మీటర్ల పరుగులో ప్రథమస్థానం నిరేశ, ద్వితీయ స్థానం హిందూ సాధించి, ఫ్రీడం కప్పులను జిల్లా అదనపు కలెక్టర్ పద్మజారాణి, ఆర్డీఓ, డీఎస్పీ, సిఐ ద్వారా ఫ్రీడం కప్పులు, మెడల్స్‌ను అందుకున్నట్లు మక్తల్ ఎంపిడిఓ శ్రీధర్, విశ్రాంత పీఈటి బి.గోపాలం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయి మహిళా క్రీడలలో విజేతలుగా నిలిచిన మహిళలను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఎంపిపి వనజదత్తు, జిల్లాస్థాయి మహిళా క్రీడలలో విజయం సాధించిన మహిళలను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాస్థాయి క్రీడలలో గెలుపొందిన మహిళలను అభినందిస్తూ, గ్రామీణ ప్రాంతాలలోని క్రీడా ఆణిముత్యాలను వెలికి తీసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, క్రీడలకు పూర్తి సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీధర్, ఎంపిటిసి బలరాంరెడ్డి, మండల సర్పంచ్‌లు సంఘం అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, ఎంఈఓ లక్ష్మినారాయణ, విశ్రాంత పీఈటి బి.గోపాలం, గుర్లపల్లి సర్పంచ్ శేఖర్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు మహిపాల్‌రెడ్డి, పీఈటీలు రమేష్, దామోదర్, అమ్రేష్, తులసి, ఆంజనేయులు, మంజుల పాల్గొన్నారు.

## ప్రతినెల 20న క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం



క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో పాల్గొన్న యువత

**నడిగడ్డ, ఆగస్టు 20 ప్రభాతవార్త:** ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సూచనతో మున్సిపల్ ఛైర్మన్ సహకారంతో ప్రతినెల 20న యువతతో కలిసి వార్డులో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కౌన్సిలర్ లక్ష్మినర్సమ్మ, టిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి సాయిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న యువతకు, పెద్దలకు, కాలనీ వాసులకు, సిబ్బందికి, మున్సిపల్ కార్మికులకు 2వ వార్డు కౌన్సిలర్ లక్ష్మి నరసమ్మ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమానికి నాయకత్వం వహించిన గద్వాల పట్టణ ప్రధాన కార్యదర్శి, తెరాస యువ నాయకుడు సాయిశ్యామ్‌రెడ్డి బీరెల్లి చౌరస్తా పిజెపి కెనాల్ వరకు గతంలో నాటిన చెట్లు పెద్దగా అవడంతో వాటిని కట్ చేయడం, అలుమును తొలగించడం శ్రమదానం చేయించారు. కార్యక్రమంలో మీ వంతు సహాయ సహకారాలు అందిస్తూ, కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**రాజాపూర్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** రాజాపూర్ మండలంలోని బీబీనగర్ గ్రామ పంచాయతీలోని చంద్రనాయక్ తండాకు చెందిన జటావత్ వెంకట్‌నాయక్ (40) అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని టిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డికి తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి, సంతాపం తెలిపి, అంత్యక్రియల ఖర్చుల నిమిత ం రూ. 5 వేల ఆర్థిక సాయాన్ని అభిమను యువ సేన నాయకుల ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గోవింద్‌నాయక్, తెరాస పార్టీ యువత విభాగం ప్రధాన కార్యదర్శి విజయ్ రాథోడ్, తెరాస పార్టీ ఉపాధ్యక్షులు శ్రీనునాయక్, రాంలాల్‌నాయక్, యువ నాయకులు భాస్కర్‌నాయక్, రవిరాథోడ్, రిషినాయక్, బాలునాయక్, రవి నాయక్, చిన్నానాయక్, బాబీనాయక్, లక్ష్మణ్‌నాయక్, రమేష్‌నాయక్, గోవింద్ నాయక్, వెంకటేష్‌నాయక్, రాజేష్‌నాయక్, పవన్‌నాయక్, క్రిష్ణనాయక్, లోకేష్ నాయక్, తండావాసులు, టిఆర్ఎస్ నాయకులు, యువసేన నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఐదుశాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి



సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి కె. నారాయణకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**మక్తల్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** దివ్యాంగులకు గ్రామస్థాయి నుండి పార్లమెంట్ వరకు ఐదు శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ వికలాంగుల రాజ్యాధికార ఫోరం ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి కె. నారాయణ, రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డిలను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కె. నారాయణ మాట్లాడుతూ తమ పార్టీ తరపున ఇటువంటి డిమా ండ్లపై పార్లమెంటులో బిల్లు పెట్టేందుకు ప్రయత్నిస్తామని, వికలాంగులకు మీ సమస్యలపై సిపిఐ పార్టీ నిరంతరం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్య క్రమంలో రాజ్యాధికార ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు వంశరాజ్, రామచంద్రన్, రాష్ట్ర అధ్యక్షులు పి.నగేష్‌గౌడ్, బిజ్వార్‌తో పాటు తిరుపతయ్య తదితర దివ్యాం గులు పాల్గొన్నారు. అదేవిధంగా సిపిఐ నారాయణపేట జిల్లా కార్యదరి ్శ కొండన్న పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**గోపాల్‌పేట, ఆగస్టు 20 ప్రభాతవార్త:** గోపాల్‌పేట మండల కేంద్రానికి చెందిన సుద్దుల లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి టీఆర్ఎస్ పార్టీ మండల మహిళా కమిటీ ఉపాధ్యక్షురాలు కర్రెల స్వప్న భాస్కర్ రూ.5 వేలు, పట్టణ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుండ్రాతి రాజేష్ గౌడ్ రూ.2వేలను ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో ఓంకార్ మహేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు బట్ట సంచుల పంపిణీ

**వనపర్తి టౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** శ్రావణ శనివారాన్ని పురస్కరించుకొని తిరుమలయ్య గుట్టకు వచ్చే భక్తులకు సాగర్ స్నేక్ సొసైటీ, రెడ్‌క్రాస్ పర్యావరణ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బట్ట సంచులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సాగర్ స్నేక్ సొసైటీ అధ్యక్షుడు చీర్ల కృష్ణ సాగర్ మాట్లాడుతూ తిరుమలయ్య గుట్టకు వచ్చే భక్తులు ప్లాస్టిక్ కవర్లలో తెచ్చే పదార్థాలను తిన్న జంతువులు, పక్షులు ఎన్నో జీవరాసులు మృత్యువాత పడడమే కాకుండా వర్షాలు పడినప్పుడు వర్షపు నీరు భూమిలోకి ఇంకకుండా అడ్డుపడుతూ కవర్లలో నీరు పేరుకుపోయి ఎన్నో రకాల వైరస్‌లు చేరి క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైన జబ్బులు వచ్చి మానవాళి మనుగడకు పెనుప్రమాదంగా మారుతుందని అన్నారు. భూమిలోపలికి చెట్ల వేర్లు వెళ్లకుండా అడ్డుపడుతూ భూమి అంతా కలుషితమై చెట్లు పెరగకుండా అడవి అంతరించిపోయి పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని అన్నారు. అదేవిధంగా పర్యావరణానికి హాని తలపెట్టే ప్లాస్టిక్ వ్యర్థాలైన నీళ్ల బాటిల్స్, ప్లాస్టిక్ కవర్లును తిరుమలయ్య గట్టుకు వచ్చే భక్తులు నుండి వాటిని స్వీకరించి వారికి తిరిగి ఉచితంగా బట్ట సంచులు పంపిణీ చేస్తూ వారికి అవగాహన కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ కమిటీ సభ్యులు బోలో మోని నగేష్, ప్రకాష్ కుమార్, విష్ణు, గోనూరు యాదగిరి, విజయ్, గోపినాథ్, ఏర్పుల ఆంజనేయులు, సత్యం, కృష్ణ, నాగవరం అంజ కర్ణాకర్ గౌడ్ పాల్గొన్నారు.



# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు









రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**వనపర్తి టౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో శనివారం భారతరత్న భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 78వ జయంతి వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు శంకర్ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ మాజీ భారతప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని ఎంతో ఘనంగా పరుపుకోవడం జరిగిందని అన్నారు. రాజీవ్ గాంధీ 40 సంవత్సరాల వయస్సులోనే భారతదేశానికి ఎనలేని సేవలు అందించారని, ఐటీ రంగాన్ని తీసుకొచ్చి దేశ పురోగతిని పెంపొందించారని అన్నారు. ఆయన యువతకు ఆదర్శంగా నిలిచారని, తన చివరి ఊపిరి ఉన్నంత వరకు దేశం కొరకు ప్రాణాలర్పించిన అవిశ్రాంతి ధీరుడు నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాందవుడు అని కొనియాడారు. గాంధీ వారసత్వం పుచ్చుకొని దేశాన్ని ప్రగతి బాటలో నడిచిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ఛైర్మెన్ కోట్ల రవి, మైనార్టీ నాయకులు అనీస్, మున్సిపల్ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ రాధాకృష్ణ, కౌన్సిలర్ బ్రహ్మం, మాజీ కౌన్సిలర్ చీర్ల చందర్, వనపర్తి పట్టణ నాయకులు చీర్ల జనార్దన్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చంద్రమౌళి, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి.వెంకటేష్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు గోర్ల జాన్, ఎన్ఎస్ యుఐ రోహిత్, బొంబాయి మణ్నెంకొండ, కదిరె రాములు, మధు గౌడ్, నాగరాజు, వెంకటేశ్వర్ రెడ్డి, మన్యం యాదవ్, నరసింహ, చరణ్, ఇంద్ర, నాగన్న, గంధంలక్ష్మయ్య, నరేందర్, నాగార్జున, నసీర్, దయాకర్ పాల్గొన్నారు.

**అమరచింత, ఆగస్టు 20 ప్రభాతవార్త:** దివంగత నేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు శనివారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆయూబ్‌ఖాన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎస్ఎం అరుణ్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జుబేర్ అహ్మద్ పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో రాజీవ్ గాంధీ 18 సంవత్సరాలు ఉన్న యువతీ యువకులకు ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కిందని ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచాయని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీమహంకాళి విష్ణు, శక్తి యాప్‌మండల అధ్యక్షుడు కేజీ మహిందర్‌రెడ్డి, శ్యాంప్రకాశ్, శేఖర్, మన్నన్, క్వ రఘు, నరసింహ గౌడ్ ఉన్నారు.

**అడ్డాకుల, ఆగస్టు20 ప్రభాతవార్త:** భారతదేశ మాజీ ప్రధానమంత్రి, భారత రత్న, స్వర్గీయ రాజీవ్‌గాంధీ 78వ జయంతిని అడ్డాకుల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. రాజీవ్‌గాంధి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లక్ష్మి నారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి విజయమోహన్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండా జగదీశ్వర్, దేవరకద్ర కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫి అహ్మద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె. పరశురాములు, సీనియర్ నాయకులు ఎం. రాములు, గంగుల వెంకటేశ్వర్‌రెడ్డి, ఖాజామైనొద్దిన్, సాయన్న, మోహన్, నిరంజన్, నవీన్‌చారి, ప్రేమ్‌కుమార్, ప్రసాద్, వెంకటయ్యగౌడ్, బోయ చంద్రయ్య, కె. శేఖర్, కె. జనార్దన్, ప్రశాంత్ పాల్గొన్నారు.

**శ్రీరంగాపూర్, ఆగస్టు20 ప్రభాతవార్త:** మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారత రత్న, భారతమాజీ ప్రధానీ సర్గియ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహం ముందు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో శ్రీరంగాపూర్ జడ్పీటీసీ మరియు టీపీసీసీ విభాగం ఉపాధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు రూపకల్పన దిద్దిన నేడు సెల్‌ఫోన్ వినియోగం ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంది అంటే అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ కృషిని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయనను ఫాదర్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అని పిలుస్తున్నారని తెలిపారు. ఓటు హక్కుని 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించిన ఘనత రాజీవ్ గాంధీ కి దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాములు యాదవ్, ఉపాధ్యక్షుడు విష్ణు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యం.గంగాధర్, గ్రామ కాంగ్రెస్ నాయకులురామరాజు, అంజి, వడ్డెసురేష్, పి.కురుమయ్య, తోఫిక్, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**దేవరకద్ర రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** దేవరకద్రలో శనివారం మాజీ దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతీవేడుకలను ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి ఇంట్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రశాంత్‌రెడ్డి ప్రసంగించారు. మాజీ దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ భారతదేశ కీర్తిని ఎల్లవేళలా చాటి ఐటి రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు కీసుకొచ్చారన్నారు. భారత మిలటరీ రంగాన్ని బలోపేతం చేసే దిశగా ఎన్నో మార్పులు చేసి భారతదేశాన్ని ప్రపంచ చరిత్రలోనే ఉన్నత స్థాయికి తీసుకెళ్ళిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. దేశ యువతకు 18 ఏళ్ళకు ఓటుహక్కును కల్పించి రాజకీయాల్లోకి రావాలని రాజీవ్‌గాంధీ అప్పట్లో పిలుపు నిచ్చారన్నారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొండ ప్రశాంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు రాజు, సత్యనారాయణ, వెంకటయ్య, కేపిఆర్ యూత్ అధ్యక్షుడు రాజు, వాకిటి అంజనేయులు, వెంకటేశ్, వినోద్, మహేశ్, రాజు, కృష్ణయ్య, శ్రీను, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ఐక్యసంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



రంగవల్లిలో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఎస్సై

**ఉప్పునుంతల, ఆగస్టు 20 ప్రభాతవార్త:** 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని ఇందిరా క్రాంతి పథం (ఐకెపి, ఐక్య సంఘాల) ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ వారి ప్రోత్సాహంతో ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. మండల కేంద్రమైన ఉప్పునుతల ఎంపిడిఓ కార్యాలయం ముందు గ్రామ ఐక్య సంఘాలు 1,2,3 ల నుండి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన వారికి ఎస్సై శేఖర్‌గౌడ్, ఉపసర్పంచ్ పుల్లమ్మల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. గ్రామైక్య సంఘం 1 నుండి ప్రథమ బహుమతి కర్నాటి సుమలత (శివాజీ మహిళా సంఘం) ద్వితీయ బహుమతి అశ్విని (మల్లేశ్వరి మహిళా సంఘం), తృతీయ బహుమతి శైలజ (వెన్నెల మహిళ సంఘం) వారు గెలుపొందగా 2వ గ్రామ ఐక్య సంఘం నుండి ప్రథమ బహుమతి అనిత (రాజ రాజేశ్వరి మహిళా సంఘం), ద్వితీయ బహుమతి సుగుణమ్మ (మహానంది మహిళా సంఘం), తృతీయ బహుమతి లావణ్య (శ్రీవల్లి మహిళా సంఘం), 3వ గ్రామఐక్యసంఘం నుంచి ప్రథమ బహుమతి కవిత (తిరుమల మహిళా సంఘం), ద్వితీయ బహుమతి హారిక (దివ్య మహిళా సంఘం), తృతీయ బహుమతి లావణ్య (కృష్ణవేణి మహిళా సంఘం)వారు గెలుపొందినట్లు ఐకెపి ఎపిఎం సైదులువివరించారు. గెలుపొందిన వారికి ఎస్సై శేఖర్‌గౌడ్, ఉప సర్పంచ్ పుల్లమ్మలు బహుమతులతో పాటు నగదు బహుమతి అందజేశారు. అదేవిధంగా వెల్టూరు గ్రామ పంచాయతీ ఆవరణలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో వెల్టూరు ఎంపిటిసి రెడ్డి రెడ్డి రంగా రెడ్డితో పాటు గ్రామ ఐక్యసంఘాల లీడర్లు, సిసిలు అంతయ్య, జయంత్, మల్లేష్, బుక్ కీపర్‌లు పద్మ, నిర్మల, పంచాయతీ కార్యదర్శులు వెంకటేష్, ఉమాశంకర్, బాలరాజు, అంగన్‌వాడి కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# ఎస్సీ బాలుర హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జడ్పీటీసీ



విద్యార్థులను అడిగి సమస్యలు తెలుసుకుంటున్న జడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ యాదవ్

**శ్రీరంగాపురర్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో జడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ యాదవ్ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. విద్యార్థులు అక్కడ ఉండేటువంటి కిటికీలకు జాలి లేకపోవడం వల్ల దోమలకు ఇబ్బంది పడుతున్నట్టు తెలియజేశారు. మండల కేంద్రానికి కొంత దూరంలో ఉన్న హాస్టల్‌లో పూర్తిగా దోమలమయం అయిందని రోజు సాయంత్రం అవగానే విపరీతమైన దోమలు ఉంటాయని, స్లిప్పర్లు కాస్మోటిక్ మిరయు కటింగ్ బిల్లులు రావడం లేదని గతంలో ఇచ్చేటువంటి ఏవి ఇవ్వడం లేదని త్రాగు నీటికి స్నానాలకు పూర్తిగా ఇబ్బంది నెలకొందని, హాస్టల్‌లో ఉండే బోరులో నీరు పూర్తిగా పడిపోవడం వల్ల మిషన్ భగీర్థ ద్వారా నీళ్లు ఇస్తామన్నారు కాని అది కూడా ఇవ్వడం లేదని స్నానాలకు చాలా దూరం వెళ్లాల్సి వస్తుందని వాపోయారు. ట్రంకు పెట్టెలు కూడా ఇవ్వడం లేదని కనీసం లాకర్లు ఏర్పాటు చేయడంలేదని హాస్టల్‌లో ట్యూషన్‌చెప్పేటువంటి హింది పండితులేరని దానివల్ల హిందీ సబ్జెక్టులో వెనక్కి పడిపోవాల్సి వస్తుందని 8వ తరగతి, 9వ తరగతి విద్యార్థులు వాపోయారు. జీడ్పటీసీ మాట్లాడుతూ దయ ఉంచి జిల్లా కలెక్టర్ మరియు సంబందిత అధి కారులు వెంటనే ఈ యొక్క సమస్యను పరిష్కరించదానికి కృషిచేయవల సిందిగావిజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.

## సింగిల్‌విండో ఛైర్మన్‌ను సన్మానించిన యాదవులు



**ఉప్పునుంతల, ఆగస్టు 20 ప్రభాతవార్త:** మండలంలోని మర్రిపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగాఉప్పునుంతల సింగిల్ విండో ఛైర్మన్ సత్తుభూపాల్‌రావును మాజీ సర్పంచ్ రాధికారావును యాదవ సంఘం అధ్యక్షులు వెంకట్‌రాములుయాదవ్, పెద్దనారాయణయాదవ్‌ల ఆధ్వర్యంలో వారిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులునరెందర్, కృష్ణయ్యయాదవ్, రాధికయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**మక్తల్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** మండల పరిధిలో అక్షర ఉన్నత పాఠశాలలో శ్రీకృష్ణాష్టమిని ఘనంగా నిర్వహించారు. వేడుకలలో విద్యార్థినీ, విద్యార్థులు కృష్ణ, గోపికల వేషధారణలో భాగంగా శ్రీ సత్యసాయి మందిరంలో నిర్వహించారు. సత్యసాయి మందిరంలో చిన్నారుల నృత్యాలు, పాటలు, భగవద్గీత శ్లోకాలు, ఉట్లు కొట్టే మహోత్సవం ఎంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా విద్యార్థినీ, విద్యార్థులు జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, డైరెక్టర్లు ధర్మరాజు, రాఘవేందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ రమేష్, భాస్కర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆదర్శ వివాహ జంటకు అభినందనలు



**కొత్తకోట, ఆగస్టు 20 ప్రభాతవార్త:** కొత్తకోట మండల పరిధిలోని అమడబాకుల గ్రామానికి చెందిన గ్రామ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీరామ్ కొత్తకోట పట్టణానికి చెందిన దళిత(మాల) సువర్ణ అనే యువతిని పెళ్లి చేసుకోగా ఆ యొక్క జంటను జిల్లా జడ్పీ వైస్ ఛైర్మెన్ వామన్ గౌడ్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు జేయం మిషేక్ లు అభినందించారు. ఆదర్శ దంపతుల వివాహం శ్రీరంగాపురం మండల కేంద్రంలోని రంగనాయక స్వామి దేవాలయంలో ఇరువురు కుల పెద్దలు బంధుమిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా ఆదర్శ వివాహం చేసుకున్నారు.

## ముగ్గుల పోటీలు



**గోపాల్‌పేట్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** గోపాల్‌పేట మండల కేంద్రంలోని శ్రీకోదండ రామస్వామి దేవాలయ ఆవరణలోభారత స్వాతంత్ర్య 75వ వజ్రోత్సరాలను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్య, జడ్పీటీసీ భార్గవి, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, కోఆప్షన్ సభ్యుడు మతిన్, ఇన్చార్జ్ ఎంపీడీఓ హుస్సేనప్ప, ఏపీఓ నరేందర్, పంచాయితీ కార్యదర్శి బాలరాజు, ఏపీఎం సావిత్రి, మాజీ సర్పంచ్ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

**అమరచింత్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్ర్య వచ్చి 75 ఏళ్ల వజ్రోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మున్సిపల్ అధికారులు, మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలలో పట్టణానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ముగ్గులు వేశారు. ఈ ముగ్గుల పోటీలను అమరచింత మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జి.ఎస్ గోపి పర్యవేక్షించారు. మహిళలు పెద్ద సంఖ్యలో ముగ్గుల పోటీలలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్యోతి, మెప్మా కోఆర్డినేటర్ యువరాజు, మున్సిపల్ మేనేజర్ మల్లారెడ్డి, సిబ్బందిఎం.ప్రభాకర్, మహిళలు, ఆర్‌పిలు పాల్గొన్నారు.

## పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన వాకర్స్



**అమరచింత, ఆగస్టు 20 ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాల వజ్రోత్సవాల సందర్భంగా ఇండియల్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం జిల్లా ప్రజాపరిషత్ పాఠశాల ఆవరణలో వాకర్స్ మొక్కలు నాటి దేశానికి తమ వంతుగా కాలుష్య నివారణకు చెట్లు అవసరమని ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలని వాకర్స్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ సభ్యుడు శ్యామ్, వాకర్స్ ఎస్ఎ రాజు, జీఎస్ గోపి, రమేష్, కె.రాజన్న, మహిపాల్, జింకల రవి, కె.భాస్కర్, వెంకటయ్య, రాము, శ్రీనివాసులు, ఎస్.రాజు, టి.శ్రీనివాసులు, టి.రాజు, తిరుపలేష్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులు నడుపాలని డియంకు వినతి

**దేవరకద్ర రూరల్, ఆగస్టు20 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలోని వెంకటాయపల్లి, గద్దెగూడెం గ్రామాలకు వెంటనే ఆర్టీసీ బస్సులు నడుపాలని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు మహబూబ్‌నగర్ ఆర్టీసీ డియం మధుసూధన్‌కు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ రెండు గ్రామాలకు గతంలో నిడిచే బస్సులను ఆర్టిసి కొన్నేళ్ళ క్రితం రద్దు చేసింది. దీ ంతో ప్రతిరోజు పాఠశాల, కళాశాలకు వెళ్ళే విద్యార్థులతో పాటు ఆయా గ్రామల ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. దీంతో ఈ సమస్య పరిష్కారానికి ఆయా గ్రామాల సర్పంచులు సక్కరి అంజనేయులు, హేమలతతో పాటు గురుప్రసాద్, డ్రైవర్ రంగన్న, గోవర్దన్, వెంకటయ్య తదతరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటేరియల్ అందజేత

**దేవరకద్ర రూరల్, ఆగస్టు20 ప్రభాతవార్త:** ప్రజాసేవతోనే మనిషి జన్మధన్యమవుతుందని టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి అన్నారు. దేవరకద్ర మండలం పెద్దరాజమూర్‌లో వికేఆర్ ట్రస్ట్ తరపున పాఠశాల, అంగన్‌వాడీ విద్యార్థులకు స్టడీ మెటేరియల్‌లను అందజేశారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని కల్గి ఉండాలన్నారు. అప్పుడే మనిషి జీవితానికి సార్థకత చేకూరుతుందన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ప్రజా సేవ చేయడానికి ప్రయత్నించాలన్నారు. అలాగే దాన గుణాన్ని కూడ కల్గి ఉండాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, పెన్సిళ్ళు, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత, గ్రామా నాయకుడు అంజిల్‌రెడ్డి, వికేఆర్ ట్రస్ట్ ఛైర్మెన్ విజయ్‌రెడ్డి, సభ్యులు వెంకటేశ్వర్‌రెడ్డి, కేపీఆర్ యూత్ అధ్యక్షుడు రాజు, వాకిటి అంజనేయులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు తదతరులు పాల్గొన్నారు.



## శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రావుల

**వనపర్తి టౌన్,ఆగస్టు 20 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని పాత కోటలో కృష్ణ దేవాలయంలో తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ సోదరులు మాజీ జడ్పీటీసీ సభ్యులు ఏర్పుల వెంకటయ్య యాదవ్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఏర్పుల రవి యాదవ్, తెలుగు దేశం పార్టీ నాయకులు ఆవుల శ్రీనివాస్ యాదవ్, ఏర్పుల చిన్న యాదవ్ లు మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డిని ఘనంగా శాలువా పూలమాలలతో సన్మానించారు. పట్టణ ప్రజలకు శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి డి.అచ్చుతరామారావు, కానాయిపల్లి మాజీ సర్పంచ్ పోతులపల్లి యాదయ్య సాగర్, రాష్ట్ర ఐటీడీపీ నాయకులు టీడీపీ గౌస్, ఉమ్మడి జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యదర్శి నందిమల్ల రమేష్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సంయుక్త కార్యదర్శి మహ్మద్ దస్తగిరి, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు మహ్మద్ వహీద్, మహ్మద్ ఖాదర్, బండారు గోపాల్, డి.బాలరాజు, కొత్తకోట బాలయ్య నాయుడు, చందాపూర్ సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా అంజన్న రథోత్సవం

**ఉట్కూర్,ఆగస్టు 20 ప్రభాతవార్త:** పెద్దపొర్ల గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా శనివారం శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవం రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, హారతి, అభిషేకాలు, క్షీరాభిషేకం, కలశ పూజలు, ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం సమయంలో రథోత్సవం నిర్వహించారు. రథోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్త జన సందోహంతో కిటకిటలాడింది. తమ మొక్కులు తీర్చుకోవడానికి భక్తులు ఇతర రాష్ట్రాలు కర్ణాటక, మహారాష్ట్ర నుండి భారీగా తరలివచ్చారు. భక్తులు స్వామివారికి సాంప్రదాయంగా మొక్కుబడులు తీర్చుకుని కానుకలు సమర్పించుకున్నారు. ఈరథోత్సవంలో మండల టిఆర్ఎస్ నాయకులు, ఉట్కూర్ జడ్పీటిసి అశోక్‌గౌడ్, సర్పంచ్ ప్రకాష్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డిలు పాల్గొన్నారు.

## రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**గద్వాల,ఆగస్టు 20 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గంలో మండల పరిధిలోని వీరాపురం గ్రామంలో శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకుని రథోత్సవ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలకు శ్రీ కృష్ణాష్టమి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ సీఎం కెసిఆర్ నాయకత్వంలో అన్ని మతాలను, కులాలను గౌరవిస్తూ సంప్రదాయబద్ధంగా జరుపుకోవడం ఎప్పుడు జరుగుతుందన్నారు. గ్రామాలలో శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు పండగ వాతావరణంలో జరుపుకోవడం విశేషమన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతాప్‌గౌడ్, సర్పంచ్ స్వప్న, తెరాస పార్టీ నాయకులు రమేష్‌నాయుడు, వెంకట్‌రాములు,శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**అయిజ,ఆగస్టు 20 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మేడికొండ గ్రామానికి చెందిన బోయ నాగరాజు (30) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై నరేష్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం కుటుంబ సమస్యల కారణంగా శనివారం ఉదయం 5 గం.ల సమయంలో ఇంటినుండి బయటకు వెళ్లి తనపొలం వద్ద ఉన్న చెట్టుకు ఉరివేసుకుని చనిపోయాడని తెలిపారు. మృతుడి భార్య గత సంవత్సరం చనిపోయిందని మృతునికి కుమార్తె ఉన్నట్లు తెలిపారు. మృతుని తండ్రి బోయ రామాంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని బాలుడి మృతి

**గండీడ్,ఆగస్టు 20 ప్రభాతవార్త:** గండీడ్ మండలం కప్లపూర్ గ్రామానికి చెందిన అరిజన్ రాములు కొడుకు సాయిప్రకాష్ (11) అనే బాలుడు శనివారం సమీపంలో జరిగే గట్టు చెన్నకేశవస్వామి జాతరకు మేనమామతో కలిసి మోటార్ సైకిల్‌పై వెళ్లారు. ఈ క్రమంలో జానంపల్లి సమీపంలో గుర్తు తెలియని లారీ వెనక నుండి ఢీ కొట్టడంతో కింద పడిన బాలుడు తలపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ముందు బైక్ నడుపుతున్న వ్యక్తి గాయాలయ్యాయి. అయితే గతంలో పెద్ద కుమారుడు పసిరికలు సోకి మరణించాడని, ఇప్పుడు చిన్న కుమారుడు రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో తల్లిద ండ్రుల ఆర్తనాదాలు చూసి స్థానికులు చలించిపోయారు. స్థానిక ఎస్సై్స సంఘటన స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీ ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## అక్రమ నిర్మాణాలపై వెల్లువెత్తిన విమర్శలు

**మక్తల్,ఆగస్టు 20 ప్రభాతవార్త:** మక్తల్ మున్సిపాల్టి పరిధిలోని సర్వే నం. 7లో చేపట్టిన అక్రమ నిర్మాణాలపై స్థానిక ప్రజల్లో తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. గతంలో ఇక్కడ పని చేసిన తహసిల్దార్‌తో కుమ్మక్కై ఓ వ్యక్తి అప్పట్లో 250 గజాలు ప్లాట్ తనకు ఇచ్చినట్లు దొంగ పట్టా సర్టిఫికెట్‌లు పుట్టించుకుని ఈ పట్టా భూమిని స్థానికంగా ఉన్న ఓ వ్యాపారికి పెద్దమొత్తంలో విక్రయించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ నివేదిక తెప్పించుకోగా ప్రభుత్వ భూమిలో ఎవరికి కూడా పట్టా ఇవ్వలేదని తేలింది. కొందరు రాజకీయ నాయకుల అండదండలు తీసుకుని సదరు వ్యక్తి నిర్మాణం చేపట్టగా ఎవరు కూడా పట్టించుకోవడం లేదని విమర్శలున్నాయి. ఇక్కడ పనిచేసిన మున్సిపల్ కమిషనర్ కూడా ఏకంగా పాత నంబర్లు ఉన్నాయని నిర్మాణాలకు అనుమతిచ్చినట్లు ప్రజలు విమర్శిస్తున్నారు. పెద్ద ఎత్తున మక్తల్‌లో జరుగుతున్న భూదందా వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించి వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అందుకు బాధ్యులైన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై కొంతమంది హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయనున్నట్లు తెలుస్తుంది.

## జీన్గరాలలో ఘనంగా హోమం పూజ

### -ముమ్మరంగా కొనసాగుతున్న విగ్రహప్రతిష్ఠాపన మహోత్సవాలు

**దేవరకద్ర రూరల్,ఆగస్టు 20 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం జీన్గరాలలో శనివారం విగ్రహప్రతిష్ఠాపన మహోత్సవాలలో భాగంగా హోమం పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఈ నెల 19 నుండి దేవతామూర్తుల విగ్రహప్రతిష్టాపన మహోత్సవాలను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఈ మహోత్సవేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ నెల 21 వరకు గ్రామంలో ఈ మహోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు. దీనికి గాను జీన్గరాలలో గ్రామస్థులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా దేవతామూర్తుల విగ్రహప్రతిస్థాపన మహోత్సవాలలో భాగంగా పోచమ్మదేవి,నాగదేవతలు,పోతురాజు దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. ఈ సందర్భంగా పోచమ్మ అమ్మవారి గుడిని శోభాయమానంగా అలంకరించారు.

**ఘనంగా హోమం పూజ:** విగ్రహప్రతిష్ఠాపన మహోత్సవాల రెండవరోజు శనివారం హోమం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే దేవతామూర్తు విగ్రహాల జలాధివాసం నుండి తీసి ధాన్యాది.వాసం, మంగళ హారతి,తీర్థప్రసాదాలు సాయత్రం 7లకు అమ్మవారి మూలమంత్ర హోమం ,మంగళహారతి,తీర్థప్రసాద పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 21న మండప పూజలు,కళ్యాణ సాహతిష్ఠా హోమం,అమ్మవారి విగ్రహప్రతిష్ఠ పూజ,మహామంగళహారతి,తీర్థప్రసాద కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి,పోచమ్మ గుడి కమిటి అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్,సభ్యులు గోవిందు,జి.భాస్కర్‌రెడ్డి,సత్యనారాయణశెట్టిలతో పాటు నిర్వహకులు తెలిపారు. కావున ఈ కార్యక్రమాలలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.



జీన్గరాలలో హోమం నిర్వహిస్తున్న దృశ్యం

# ఘనంగా మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి

**నాగర్‌కర్నూల్ రూరల్,ఆగస్టు 20 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధి 78వ జయంతి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ జెండా డా.వంశీకృష్ణ ఆవిష్కరించారు. అనంతరం స్వర్గీయ రాజీవ్‌గాంధికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు చిక్కుడు వంశీ కృష్ణ మాట్లాడుతూ రాజీవ్‌గాంధి ఆధునిక భారతదేశానికి పునాది వేశారు. భారతదేశం ఐటి, టెలికాం అభివృద్ధి చేసిన మొదటి వ్యక్తి, తను చేసిన డిజిటల్ ఇండియా రూపశిల్పిగా ఎప్పటికి గుర్తుండిపోతారు. లోకల్ బాడీ ఎలక్షన్‌లో మహిళలకు 30 శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. అదేవిధంగా డిసిసి ప్రధాన కార్యదర్శి అర్థం రవి మాట్లాడుతూ రాజీవ్‌గాంధి సేవల్ని కొనియాడారు. రాజీవ్‌గాంధి సైన్స్,టెక్నాలజీని ప్రోత్సహిస్తూ,పంచాయతీరాజ్ సంస్థల్ని బలోపేతం చేశారు. ఓటువేసే 18 సంవత్సరాల వయసును తగ్గించారని తెలిపారు. కార్యక్రమంలోజిల్లా మహిళాఅధ్యక్షురాలు రోహిణి గోవర్ధన్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ మున్సిపల్ అధ్యక్షుడు తిమ్మాజిపేట పాండు, కౌన్సిలర్లు ఎండి నిజాముద్దిన్, సునీంద్ర, సుల్తాన్, సీనియర్ నాయకులు తెల్కపల్లి సర్పంచ్ బాలాగౌడ్, కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, సలీం, రమేష్‌రావు, జహంగీర్, భీముడు, అహ్మద్‌పాషా, సత్యం, చంటి, మైనార్టీ నాయకులు ఖాజా, ఫారూఖ్, పాషా పాల్గొన్నారు.

**మహబూబ్‌నగర్,అగస్టు20,ప్రభాతవార్త:** దేశ మాజీ ప్రధాని దివంగత కాంగ్రెస్ జాతీయ నేత రాజీవ్‌గాంధీ జయంతిని శనివారం జిల్లా కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్ రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలను గుర్తుకు చేశారు.చిన్న వయస్సులోనే దేశానికి ప్రధానిగా భాధ్యతలు నిర్వహించి మేధావి రాజీవ్‌గాందీనే అన్నారు.శాస్త్రసాంకేతిక రంగాల్లో దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలపడంలో రాజీవ్‌గాంధీ పాత్ర ఎంతో ఉందన్నారు.యువతకు 18 ఏండ్లకే ఓటు హక్కు కల్పించిన ఘనత అయనకే దక్కుతుందన్నారు.రాజీవ్‌గాంధీ ఆశయ సాధన కోసం కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు కృసి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యాక్షులు చంద్ర కుమాంగౌడ్,టీపిసిసి కార్యదర్శి వినోద్‌కుమార్,మాజీ అధికార ప్రతినిధి హర్షవర్దన్‌రెడ్డి,మీడియాసేల్ కన్వీనర్ సీజే బెనహర్, సిరాజ్‌ఖాద్రీ, జహీర్ అక్తర్,లక్ష్మణ్‌యాదవ్, మల్లు నరసింహారెడ్డి, అన్వర్‌పాషా, బంగ్లారవి,మొహమ్మద్‌సాధిక్, సాయిబాబా,ఫకీర్ అహ్మద్, నాగరాజు,వెంకటయ్య,రాములుయాదవ్,అవేజ్,అజ్మత్,సుభాష్,వెంకటమ్మ,అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి టౌన్,ఆగస్టు20 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో శనివారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ మార్కెట్ చైర్మెన్ పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అనాధ ఆశ్రమంలో అన్నదానం చేయడం జరిగింది. పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేము పేద కుటుంబాలకు, బడుగు, బలహీన వర్గాలకు ఎంతో సాయం చేశారని అన్నారు. ఆయనను స్మరించుకొని ఆయన జయంతి సందర్భంగా అనాధాశ్రమంలో అన్నదానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ నాయకులు చీర్ల జనార్దన్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చంద్రమౌళి, మధు గౌడ్, మెంటెపల్లి రాములు, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి.వెంకటేష్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు గొర్ల జాన్‌భాస్కర్, మాజీ కౌన్సిలర్ కొండన్న, ద్వారపోగు శివ, ద్వారపోగు శివశంకర్, గంధం లక్ష్మయ్య, ఇంద్ర, నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

**గద్వాల,ఆగస్టు 20 ప్రభాతవార్త:** మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్‌గాంధి 78వ జయంతి సందర్భంగా గద్వాల పట్టణంలోని పాత బస్టాండ్ చౌక్‌లో రాజీవ్‌గాంధి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరబాబు మాట్లాడుతూ 40 సంవత్సరాల వయసులోనే భారత ప్రధాన మంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని, ఐటి రంగాన్ని తీసుకొచ్చి దేశ పురోగతిని పెంపొందించారన్నారు. కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, మల్దకల్ మండల అధ్యక్షులు నల్లరెడ్డి,ఇసాక్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, శివరాజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**ఇటిక్యాల,ఆగస్టు 20 ప్రభాతవార్త:** భారతదేశం మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్‌గాంధి 72వ జయంతి సందర్భంగా శాంతినగర్‌లో మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం శ్రీను ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధి భారతదేశానికి ప్రధానిగా ఉన్న సమయంలో చేసిన సేవలు, తెచ్చిన సంస్కరణల వల్లే భారతదేశం అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ వైస్ ఛైర్మన్ సుజాత రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు నాగరాజు, దేవేంద్ర, రుక్మాందరెడ్డి, సులోచనమ్మ, జ్యోతి, సునిత, పచ్చర్లకుమార్, వెంకట్‌నాయుడు పాల్గొన్నారు.

**పెబ్బేరు,ఆగస్టు 20 ప్రభాతవార్త:** రాజీవ్ గాంధీ 78వ జయంతి వేడుకలు, పెబ్బేరు మండల కేంద్రంలోని సుభాష్ చౌక్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ వర్దన్ రెడ్డి మాట్లాడుతూ అతిపిన్న వయస్సులో దేశానికి ప్రధాని అయి సేవచేసారని యువతకు ఓటు హక్కు ను 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు మర్చిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. జిల్లా యూత్ నాయకులు రంజిత్ కుమార్ మాట్లాడుతూ 1986 నూతన జాతీయ విద్యావిధానం ప్రవేశ పెట్టారని, నవోదయ, కేంద్రీయ విద్యాయాలు స్థాపించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్, యుగేంధర్ రెడ్డి, సత్యనారాయణ, మాజీ డైరెక్టర్ రాములు, గంధం సునీల్, బొట్టు శ్రీను, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపురెడ్డి రణధీర్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు పాతపల్లి చక్కరదశేఖర్, భానుప్రకాష్, హేమంత్ రెడ్డి, రాజు నాయక్,ఎండి సాధిక్,అల్వాల రాజుగౌడ్,గంధం అంజి, పరుశురాం, పి.అపిల్, మేకల బీసన్న, గోపాల్, సుధాకర్ గౌడ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**రాజాపూర్,ఆగస్టు 20 ప్రభాతవార్త:** భారతదేశానికి ప్రధానిగా సేవలందించిన నాయకులు రాజీవ్‌గాంధి 78వ జయంతి వేడుకలను రాజాపూర్ మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశానికి కంప్యూటర్ పరిజ్ఞానం సేవలు తీసుకురావడానికి రాజీవ్‌గాంధి ఎనలేని కృషి చేశారని, భారత స్వాతంత్ర పోరాటంలో గాంధి కుటుంబ సభ్యులది ఓ ప్రత్యేకత అని గుర్తు చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, యాదన్న, చిన్నశ్రీశైలం యాదవ్, సత్యన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్‌నాయక్, మాజీ యూత్ అధ్యక్షులు లింగం, వెంకటేష్,భాస్కర్, దారనాగరాజు,కోస్గిమల్లేష్,బాలు,జగదీశ్వ ర్‌రెడ్డి, షబ్బీర్, ధన్‌రాజ్, శ్రీకాంత్‌రెడ్డి, తక్వి, బాబా, సత్యం, నరేష్, వాసు, రాము,రాజ్ తదితరులు పాల్గొన్నారు.

**దేవరకద్ర రూరల్,ఆగస్టు 20 ప్రభాతవార్త:** మునుగోడులో శనివారం జరిగిన రాజీవ్‌గాంధీ జయంతీ వేడుకలో ఆ నియోజకవర్గ ఇంచార్జి, దేవరకద్రకు చెందిన టీపీసీసీ సంయుక్త కార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ నియోజకవర్గంలోని గట్టుపల్ మండలం నామపూర్,చండూర్ చండలంలోని చామలపల్లి













గ్రామాలలో జరిగిన రాజీవ్‌గాంధీ జయంతీలో ప్రదీప్‌గౌడ్ పాల్గొని పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే ఆ ప్రాంత పార్టీ నాయకులతో కలసి ఇంటింటికి తిరిగి కిట్లను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజమూరి శ్రీనివాసులు,దేవరకద్ర మండలం పార్టీ అధ్యక్షుడు కుర్వ రాందాసు తదతరులు పాల్గొన్నారు.

# భక్తజనసందోహంతో పులకించిన మన్యంకొండ

- జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులు
- వ్రతాలు చేసి మొక్కులు తీర్చుకొన్న భక్తులు

**దేవరకద్ర రూరల్,ఆగస్టు 20 ప్రభాతవార్త:** జిల్లాలోని మన్యకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానం శనివారం భక్తజనసందోహంతో పులకించిపోయింది. శ్రావణమాసం సందర్భంగా విశేష దినోత్సవాన్ని పుంస్కరించుకొని భక్తులు మన్యంకొండకు అదికసంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా దేవస్థానం ముందున్న కోనేరులో పుణ్యస్నానాలు అచరించి స్వామివారి దర్శనానికి బారులు తీరారు. అలాగే దేవస్థానం అనుబంద దేవాలయమైన శివాలయం,దిగువ కొండ వద్దనున్న శ్రీ అలివేలు మంగతాయారు దేవస్తానంలో కూడ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీనరసింహ్మాస్వామి దేవస్థానంలో కూడ భక్తులు పూజలు నిర్వహించారు. విశేష దినోత్సవాన్ని పురస్కరించుకొని కొంత మంది భక్తులు వ్రతాలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకొన్నారు. జిల్లా నలు మూలల నుండి భక్తులు అధికసంఖ్యలో తరలిరావడంతో మన్యంకొండ భక్తులతో పులకించి పోయింది.ఈ సందర్భంగా స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలునిర్వహించారు.అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.వివిధ రకరకాల పూలు,అభరణాలతో స్వామి వారికి అలంకరించారు. దీంతో అలంకరణలో స్వామి వారు భక్తకోటికి దర్శనమిచ్చారు.ఈకార్యక్రమంలో దేవస్తానం చైర్మెన్ అళహరి మధు సూధన కుమార్,అళహరి రాయకృష్ణ,ఈఓ పురేందర్ కుమా ర్,ప్రధాన పూజారులురాజేశ్,నరసింహ్మాయ్య,పాలకమండలిసభ్యులు పాల్గొన్నారు.



మన్యంకొండలో కోనేరు వద్ద భక్తుల రద్దీ







**భక్తులకు అన్నదానం:** విశేష మాసాన్ని పురస్కరించుకొని మన్యంకొండలో స్వామివారి సన్నిధిలో లక్ష్మీవెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు యం.వెంకటసుబ్బయ్య అధ్వర్యంలో సేవాభారతి ద్వారా ఉదయం నుండి సాయంత్రం వరకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానానికి వచ్చిన కొన్ని వేల మంది భక్తులు పాల్గొని బోజనాలు చేశారు.

**కొనసాగుతున్న శాంతిహోమం:**ఈ సందర్భంగా శాంతిహోమం కార్యక్రమాన్ని కూడ పురోహితులు సాంప్రదాయరీతిలో నిర్వహించారు. సెప్టెంబరు 1 వరకు దాదాపు నెల రోజుల పాటు దేవస్థానంలో ఈ పూజలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా విశేష మాసాన్ని పురస్కరించుకొని ప్రతిరోజుదేవస్థానంలో శాంతిహోమం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అలాగే బుధ,గురు,శుక్రవారాలలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించనున్నారు. ప్రతి శనివారం స్వామివారి శేషవాహనసేవ నిర్వహిస్తారు.

# బిజేపి మాదిగలకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి

### -ఎమ్మార్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మల్లెపోగు శ్రీనివాస్

**మహబూబ్‌నగర్,అగస్టు20,ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజేపి భ్రుత్వం మాదిగలకు ఇచ్చిన ఎస్సీవర్గికరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టి అమోదించాలని ఎమ్మార్పిఎస్ రాష్ట్ర వర్కింగన ప్రసిడెంట్ మల్లెపోగు శ్రీనివాస్ డిమాండ్ చేశారు.వనివారం మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని మాచన్‌పల్లిలో నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య,రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ హజరైయ్యారు.ఈ సందర్భంగా మల్లెపోగు శ్రీనివాస్ మాట్లాడుతూ.గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీలను పున: నిర్మాణంలో భాగంగా మండల కమిటీని ఎంపిక చేయడం జరిగిందన్నారు.మహబూబ్‌నగర్ మండల అధ్యక్షులుగా గార్లబాయి రమేష్,ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులుతిరుపతి,పట్టణ అధ్యక్షులుజయన్న, సాయి కుమార్, మహేష్,అశన్న,వెంకట్‌రాములు,రాజు,రాఘవేందర్ పాల్గొన్నారు.



మండల కమిటీ నియామక పత్రం అందిస్తున్న మల్లెపోగు శ్రీనివాస్‌లు

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



రథోత్సవం పాల్గొన్న భక్తులు

**లింగాల,ఆగస్టు 20 ప్రభాతవార్త:** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శనివారం మండలంలోని వివిధ గ్రామాలలో కన్నుల పండువగా ఉత్సాహ వాతావరణంలో ఘనంగా జరుపుకున్నారు. లింగాలలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు జరుపుకున్నారు. తమ కుల దైవమైన శ్రీకృష్ణ భగవానుడి జన్మదినోత్సవన్ని యాదవ సంఘం ఆద్వర్యంలో వేడుకలను నిర్వహించారు. కృష్ణుడి వేషధారణలో ఉన్న బాలురు, యువకులు ఊరేగింపుగా దేవాలయ ప్రాంగణానికి వచ్చి సాంప్రదాయ రీతిలో పూజలు నిర్వహించారు. రాధాకృష్ణుల వేషధారణలో ఉన్న చిన్నారుల సందడి అందరిని ఆకర్షించింది. భక్తులు తిలకిస్తుండగా ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు.

**కొత్తకోట,ఆగస్టు 20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శనివారం ఘనంగా శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. శ్రీకృష్ణ దేవాలయంలో ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజల అనంతరం శ్రీకృష్ణ భగవంతుడికి ప్రత్యేక మట్టి కుండలో ప్రసాదాన్ని వడ్డించి పూజ అనంతరం ప్రధాన రహదారిలో ఊరేగింపుగా ర్యాలీ నిర్వహించారు. ప్రత్యేక కళాకారులతో నృత్యాలు డోలు భజంత్రీలు నృత్యం చేస్తూ శ్రీకృష్ణ దేవాలయం వరకు ర్యాలీ నిర్వహించి కొట్టుకునే కార్యక్రమం నిర్వహించారు.అంతకుముందు శ్రీకృష్ణ దేవాలయంలో పలు పార్టీల నాయకులు శ్రీకృష్ణభగవంతునికి పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఉట్టు కొట్టే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఉట్టు కొట్టే కార్యక్రమం నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఎస్ఐ నాగశేఖర్‌రెడ్డి ట్రాఫిక్ ఎస్ఐ హరీష్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.



కృష్ణాష్టమి ఊరేగింపులో పాల్గొన్న భక్తులు